తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

13-06-2026

శనివారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 126

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక

www.siridaily.com

సిరి

People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575



## ఏసీబీ వలలో ఎంపీడీవో, ఎంపీఓ!

**లంచం తీసుకుంటూ దొరికిన కొడుకు సైతం**

**వెంచర్ అనుమతి కోసం రూ.45 వేల డిమాండ్**

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు**

**నర్సింహులపేట మండల కార్యాలయంలో ఘటన**

**టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న స్థానికులు**

**మహబూబాబాద్, సిరి న్యూస్:**

తెలంగాణలో అవినీతి అధికారుల పతనం కొనసాగుతూనే ఉంది. ఏసీబీ అధికారులు ఎంతగా హెచ్చరిస్తున్నా, దాడులు చేస్తున్నా లంచగొండుల తీరులో మార్పు రావడం లేదు. తాజాగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో ఓ వెంచర్ అనుమతి కోసం రూ. 45 వేల లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు, వారితో పాటు ఈ వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహించిన ఓ అధికారి కుమారుడు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు.

**కార్యాలయంలో ఏసీబీ సోదాలు**

వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్

మిగతా 2వ పేజీలో..

## బడి గంట మోగుతున్న వేళ..




**రాష్ట్రవ్యాప్తంగా 3,829 స్కూల్ బస్సులకు లేని ఫిట్‌నెస్**

**సోమవారం నుంచి జేటీసీ చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్**

**విద్యార్థుల భద్రతపై రవాణా శాఖ అప్రమత్తం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ ఖాయం**

**యాజమాన్యాల నిర్లక్ష్యంపై జేటీసీ ఆగ్రహం వ్యక్తం**

**ఓవర్‌లోడ్ వాహనాల్లో పిల్లలను పంపవద్దని విజ్ఞప్తి**

**లైసెన్స్, ఇన్సూరెన్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లపై తనిఖీలు**

**చట్ట ఉల్లంఘనలపై కఠిన కేసులు నమోదు**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న వేళ, విద్యార్థులను చేరవేసే స్కూల్ బస్సుల భద్రతపై రవాణా శాఖ అత్యంత అప్రమత్తమైంది. జూన్ 15 నుంచి బడులు తెరుచుకోనున్న నేపథ్యంలో, నిబంధనలకు విరుద్ధంగా నడిచే వాహనాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారు. నిబంధనలకు అనుకూలంగా ఉంటేనే బస్సు రోడ్డెక్కుతుందని, లేదంటే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ హెచ్చరించారు. ప్రతి ఏటా పాఠశాలల ప్రారంభంలో తనిఖీల హడావుడి చేసి వదిలేస్తున్నారనే విమర్శలకు తావులేకుండా, ఈసారి విద్యార్థుల భద్రతే పరమావధిగా కఠిన నిబంధనలు అమలు చేయబోతున్నారు.

**ఫిట్‌నెస్ లేని 3,829 బస్సులు..**

రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల పరిధిలో మొత్తం 25,987 విద్యాసంస్థల బస్సులు ఉండగా, అందులో కేవలం 22,158 బస్సులకు మాత్రమే చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయి. మిగిలిన 3,829 బస్సులు

మిగతా 2వ పేజీలో..

## పాఠశాలలకు అమావాస్య గ్రహణం!

**సోమవారం ప్రారంభానికి సర్కారు సమాయత్తం**

**పంపడానికి ఇష్టపడని మెజారిటీ జనం**

**మరో రెండ్రోజులు పొడగించాలని విన్నపం**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలు 15వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఐతే ఆ రోజు తెలుగు తిధి ప్రకారం అమావాస్య

మిగతా 3వ పేజీలో..



## మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

**ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి**

**రేవంత్‌కే ఫ్యూచర్ లేదు..**

**ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, జూన్ 12 సిరి న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్

## శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ

**తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి**

**తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు**

**కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు**

**మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు**

**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్**

**ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ**

**న్యూఢిల్లీ, జూన్ 12 సిరి న్యూస్:**

తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని

మిగతా 2వ పేజీలో..



## త్వరలో సింగరేణి మెడికల్ బోర్డు



**పారదర్శకంగా, వివాదరహితంగా బోర్డు నిర్వహణ**

**అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు**

**సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం**

**మంచిర్యాలలో నేడు 335 మందికి కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు**

3

## సమ్మక్కసారక్క ప్రాజెక్టుకు మార్గం సుగమం!



**ప్రాజెక్టు ఎన్వోసీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

**ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌తో మంత్రి ఉత్తమ్ కీలక భేటీ**

**సానుకూలంగా స్పందించిన విష్ణుదేవ్**

**ముంపు భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లింపునకు సిద్ధం**

**మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 12 సిరి న్యూస్:**

గోదావరి నదిపై తలపెట్టిన సమ్మక్కసారక్క బ్యారేజ్/సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో మరో కీలక ముందడుగు పడినట్లు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు

మిగతా 2వ పేజీలో..




## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

**లాజిస్టిక్స్ పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల వృద్ధికి పెద్దపీట**

**ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లో మంత్రి శ్రీధర్‌బాబు**

2



## బాల కార్మిక రహిత తెలంగాణగా తీర్చిదిద్దుదాం!

3

## సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

**నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్న మంత్రులు**

**హరీశ్ రావు లాగా అవినీతి తమకు తెలియదని ఖండన**



**సిద్ధిపేట, జూన్ 12 సిరి న్యూస్:**

సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు రోడ్లు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తమ శాఖల్లో

మిగతా 3వ పేజీలో..

**నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత**

**మెట్రో స్టేషన్లలో భారీ రద్దీ**

**బెంగళూరుకు మళ్లించిన సీఎం రేవంత్ విమానం**




3



## ప్రతిపక్ష ప్రభుత్వాలే బీజేపీ టార్గెట్

**ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు కుట్ర**

**'ఫేక్' పేరిట 30 నుంచి 35 శాతం ఓట్లను తీసేసే ప్లాన్**

**పాలేరు బీఎల్ఏల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి**

**ఏదులాపురం, జూన్ 12 సిరి న్యూస్ :**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రతిపక్ష పార్టీలను, వాటి ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని రెవెన్యూ, గృహ

మిగతా 3వ పేజీలో..



## ప్రపంచ వేదికపై భారత్

**దేశంలో ఏ రోగానికైనా మందుంది**

**అలాగే బ్రహ్మోస్ క్షిపణులున్నాయి**

**హైదరాబాద్ పర్యటనలో రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యలు**

**మోడీ హయాంలో భారత్ ప్రతిష్ట పెరిగిందన్న కేంద్ర మంత్రి**

3

# బాల కార్మిక రహిత తెలంగాణగా తీర్చిదిద్దుదాం!

"వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వలస కుటుంబాల పిల్లలు భవన నిర్మాణ రంగంలో కూడా పనులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు వేసే కాలంలో, పత్తి కోత సమయంలో వందలాది మంది పిల్లలు బడులు మానేసి పనులకు వెళ్తున్నారు. ముఖ్యంగా గద్వాల ప్రాంతంలోని పత్తి విత్తనాల తోటల్లో బాల కార్మిక వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర తనిఖీలు చేపట్టాలి.."

ప్రతి ఏడాది జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడమే కాకుండా, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, గౌరవప్రదమైన బాల్యాన్ని అందించాలనే సంకల్పాన్ని ప్రపంచ దేశాలు ఈ సందర్భంగా పునరుద్ఘాటిస్తాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం "బాల కార్మిక రహిత తెలంగాణ" దిశగా స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే -2024పై స్వతంత్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ చేసిన విశ్లేషణ ప్రకారం రాష్ట్రంలో సుమారు 89 వేల మంది బాల కార్మికులు ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో అధిక శాతం రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు. బాల కార్మికులలో 14 శాతం ఎస్సీ మాదిగ పిల్లలు, 11 శాతం ఎస్టీ లంబాడా పిల్లలు ఉన్నట్లు సర్వే వెల్లడించింది. ఇదే నివేదిక విద్యారంగంలో తీవ్రమైన అసమానతలను కూడా బయటపెట్టింది.సర్వేలు నిర్వహించడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదు. వాటి ఆధారంగా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన విధానాలు, కార్యాచరణ చేపట్టడమే అసలు లక్ష్యం కావాలి.

రాష్ట్రంలో ఉన్న బాల కార్మికులను గుర్తించి, కార్మిక శాఖ మరియు విద్యాశాఖ సంయుక్తంగా పని చేసి వారిని పనుల నుండి విముక్తి చేసి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి. ప్రత్యేక బ్రిడ్జ్ కోర్సులు నిర్వహించాలి. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలి.

తెలంగాణకు పెద్ద ఎత్తున వలస కుటుంబాలు వస్తున్నాయి. వారితో పాటు చిన్నారులు కూడా పనులకు వస్తున్నారు. ఇటీవల నెల్లూరు ప్రాంతం నుండి నిజామాబాద్ జిల్లా ఇటుక బట్టీలకు తీసుకువచ్చిన వెట్టి చాకిరి బాధితులలో సుమారు 200 మంది పిల్లలు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న బాల కార్మికులను వెంటనే రక్షించి పాఠశాలల్లో చేర్పించాలి. ఆరేళ్లలోపు చిన్నారుల కోసం యాజమాన్యాలు తప్పనిసరిగా క్రెచ్ సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

అలాగే, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వలస కుటుంబాల పిల్లలు భవన నిర్మాణ రంగంలో కూడా పనులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు వేసే కాలంలో, పత్తి కోత సమయంలో వందలాది మంది పిల్లలు బడులు మానేసి పనులకు వెళ్తున్నారు. ముఖ్యంగా గద్వాల ప్రాంతంలోని పత్తి విత్తనాల తోటల్లో బాల కార్మిక వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర తనిఖీలు చేపట్టాలి. ఒకప్పుడు జాతీయ స్థాయిలో జాతీయ బాల కార్మిక ప్రాజెక్టు (ఎన్సీ ఎల్పీ ) ద్వారా బాల కార్మికులను రక్షించి విద్యలోకి తీసుకువచ్చే కార్యక్రమం అమలులో ఉండేది. గత పన్నెండు సంవత్సరాలుగా ఈ పథకం నిలిచిపోయింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం స్వంతంగా ప్రత్యేక బాల కార్మిక నిర్మూలన విధానాన్ని రూపొందించి అమలు చేయాలి.

ఈ రోజు "రైజింగ్ తెలంగాణ", "మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ" గురించి అనేక ప్రకటనలు వినిపిస్తున్నాయి. కానీ బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతున్న సమాజం నిజమైన అభివృద్ధిని సాధించలేదు. ప్రతి చిన్నారి పాఠశాలలో ఉంటేనే రాష్ట్రం మానవ వనరుల్లో బలపడుతుంది. విద్యలో పెట్టుబడి పెట్టినప్పుడే భవిష్యత్తు ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుంది. అందువల్ల ఈ జూన్ 12ను కేవలం ఒక దినోత్సవంగా కాకుండా, "బాల కార్మిక రహిత తెలంగాణ" నిర్మాణానికి నాంది పలికే రోజుగా మార్చుకుందాం.



ఆర్. వెంకట రెడ్డి
ఎం. వి. ఫౌండేషన్

# త్వరలో సింగరేణి మెడికల్ బోర్డు

**హైదరాబాద్, జూన్ 12 సిరి న్యూస్:**

సింగరేణి కార్మికులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వివిధ కారణాలతో నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, వివాదరహితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులతో నిర్వహించిన సమావేశంలో మెడికల్ బోర్డు అంశాన్ని వారు తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను వివరించారని చెప్పారు. ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. మెడికల్ బోర్డు ద్వారా అర్హులైన ఉద్యోగులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావులేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం విషయంలో ప్రజా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందంటూ మెడికల్ బోర్డు ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి యాజమాన్యానికి సహకరించాలని కార్మికులకు సూచించారు. ఇటీవలి వరకు కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335మంది వారసులకు మంచిర్యాలలో శనివారం(13న) జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిరు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మారుపేర్ల అంశం తమ దృష్టిలో ఉందన్నారు. దీన్ని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు, న్యాయపరమైన సలహా తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి**

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వివరించారు. సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామన్నారు. వీటిలో 555 ఎక్స్టర్నల్ పోస్టులు ఉండగా 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్‌లైన్ పద్ధతిలో చేపట్టి వివాదరహితంగా అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించామన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ఠ వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింతమంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200మంది లబ్ధి పొందారని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకు భరోసా కల్పించేలా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఇదేకాక బ్యాంకులతో సంప్రదింపులు జరిపి ఇటీవలే ఉద్యోగులకు రూ.10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా కల్పించామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామన్నారు. గత రెండేళ్లలో రూ.1500 కోట్లను లాభాల వాటా రూపేణా చెల్లించినట్లు వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఉద్యోగికి అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో అన్ని ఏరియా హాస్పిటల్స్ ఆధునికీకరణకు చర్యలు తీసుకోవడమేకాక గోదావరిఖనిలో క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు, డిపెండెంట్ పిల్లల వైద్య సేవల కోసం ఏటా రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు చెప్పారు. తన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కార్మికుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసినట్లు గుర్తు చేసుకున్నారు. అందువల్ల సింగరేణి కార్మికులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, వారి సంక్షేమం, ఉద్యోగ భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా సింగరేణి బహుముఖంగా విస్తరించేందుకు, కొత్త బొగ్గు బ్లాకులు సాధించేందుకు, తద్వారా ఉద్యోగుల వారసులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయన్నారు. ఒడిశా నైనీ బ్లాక్ అనుమతులతోపాటు బొగ్గు ఉత్పత్తికి తీసుకున్న ప్రత్యేక చొరవను గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోనూ సంస్థను విస్తరించే దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు.

## కాంగ్రెస్‌లో మళ్లీ కలకలం

మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యవహార శైలిపై విమర్శలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. అయితే ఆ ఆడియో ప్రామాణికతపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు.

**గ్రూపు రాజకీయాలపై చర్చ**

కాంగ్రెస్‌లో పాత, కొత్త నాయకత్వాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. కొందరు సీనియర్ నేతలు పార్టీ వ్యవహారాలపై అసంతృప్తిగా ఉన్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే క్రమంలో నాయకత్వానికి సవాళ్లు ఎదురవుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మీనాక్షి వ్యవహారం తర్వాత మరో వివాదం**

ఇటీవల మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారం కాంగ్రెస్‌లో చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ ఘటనకు సంబంధించిన సమాచారం పార్టీ అంతర్గత వర్గాల నుంచే బయటకు వెళ్లిందనే ఆరోపణలు కూడా అప్పట్లో వినిపించాయి. ఇప్పుడు తాజా ఆడియో వ్యవహారం ఆ చర్చలకు మరింత బలం చేకూర్చింది.

**హైకమాండ్ వైఖరిపై ఆసక్తి**

వరుసగా వెలుగులోకి వస్తున్న పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులపై పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందనే అంశం ఆసక్తికరంగా మారింది. అధికారంలో ఉన్న సమయంలోనే అంతర్గత విభేదాలు బహిర్గతం కావడం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ వివాదాలపై హైకమాండ్ జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది.

# సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

మొదటిపేజీ తరువాయి

తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకైనా తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నారని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా, మంత్రులతో సంబంధం లేకుండా ప్రిన్సిపల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌కు నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు.

అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు.

మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. ఈ అవినీతిపై చర్చించేందుకు మీరు తేదీ, సమయం నిర్ణయించండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, పుస్తకాల టెండర్‌లో రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీశ్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ.687 కోట్లు అని వివరించారు. రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు. ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా? ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు

# భారీ వర్షంతో హైదరాబాద్ అతలాకుతలం

**హైదరాబాద్, జూన్ 12 సిరి న్యూస్:**



హైదరాబాద్‌లో గురువారం రాత్రి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాత్రి 9.30 గంటల సమయంలో ఆకాశం మబ్బులతో కమ్ముకుని, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొద్దినిమిషాల పాటు కురిసిన వర్షానికే నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి.వర్షం కారణంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కీలక కూడళ్లలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు బయలుదేరిన ఉద్యోగులు, బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు వర్షంతో అవస్థలు ఎదుర్కొన్నారు.అమీర్‌పేట్, మైత్రివనం, కూకట్‌పల్లి ప్రాంతాల్లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికుల రద్దీ ఎక్కువగా కనిపించింది. వీకెండ్ కావడంతో సొంత ఊర్లకు వెళ్లేందుకు బయలుదేరిన వారి సంఖ్య అధికంగా ఉండటంతో బస్టాప్‌లు,ప్రధాన కూడళ్లు జనంతో కిక్కిరిశాయి.మరోవైపు భారీ వర్షం కారణంగా అనేక మంది మెట్రో సేవలను ఆశ్రయించారు. దీంతో మెట్రో స్టేషన్లలో భారీ రద్దీ నెలకొంది. ప్రయాణికులతో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. నగరంలోని కూకట్‌పల్లి, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, మైత్రివనం, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, బేగంపేట, ప్యారడైజ్, పాట్నీ, జేబీఎస్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో వాహనాల రాకపోకలు మందగించాయి.

**సీఎం రేవంత్ విమానం మళ్లింపు**

ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా మార్గమధ్యంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి ఇవ్వకపోవడంతో పైలట్ విమానాన్ని బెంగళూరుకు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత విమానం హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.

# ప్రపంచ వేదికపై భారత్

**హైదరాబాద్, జూన్ 12 సిరి న్యూస్:**

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ట గణనీయంగా పెరిగిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన దేశ అభివృద్ధి, భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత్ సాధించిన విజయాలపై మాట్లాడారు. ఒకప్పుడు అంతర్జాతీయ సమాజంలో భారతదేశం చెప్పే మాటకు పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదని, ప్రస్తుతం ప్రపంచ వేదికలపై భారత్ ఏది చెప్పినా యావత్ ప్రపంచం శ్రద్ధగా వింటోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజల ఆశీస్సులు, అభిమానాన్ని అత్యధికంగా పొందిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. దేశంలో ఏ రోగానికి ఏ మందు కావాలన్నా అందుబాటులో ఉందని, దేశ ప్రజల ఆరోగ్య భద్రత కోసం అవసరమైన వ్యాక్సిన్లు ఉన్నాయని చెప్పారు. అదే సమయంలో దేశ రక్షణ కోసం అత్యాధునిక బ్రహ్మోస్ క్షిపణులు కూడా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వ్యాక్సిన్ కూడా ఉంది, బ్రహ్మోస్ కూడా ఉందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ రెండింతలు పెరిగిందని, రైల్వే రంగ అభివృద్ధి కోసం రూ.5,500 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. ఇటీవలే ప్రధానమంత్రి మోడీ పీఎం మిత్రా పార్క్‌ను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించే దిశగా కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా ముందుకు సాగిందని ఆయన అన్నారు. అలాగే ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో శాంతి, అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశించాయని పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో జాతీయ జెండా రెపరెపలాడుతోందని, పరిశ్రమలు పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. కాశ్మీర్‌లో కృష్ణాష్టమి వంటి పండుగలు కూడా ఘనంగా నిర్వహించబడుతున్నాయని చెప్పారు. ఒకప్పుడు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ సంస్థలు వెనుకంజ వేసేవని, ప్రస్తుతం అనేక దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ముందుకు వస్తున్నాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. దేశ ఆర్థిక, పారిశ్రామిక, రక్షణ రంగాల్లో సాధిస్తున్న పురోగతి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోందని పేర్కొన్నారు. భారతదేశం మరింత శక్తివంతమైన దేశంగా ఎదిగే దిశగా మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

# ప్రతిపక్ష ప్రభుత్వాలే బీజేపీ టార్గెట్

మొదటిపేజీ తరువాయి

నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల(బీఎల్ఏ) శిక్షణ శిబిరం ఏదులాపురంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగట్టారు.

**ఎస్ఐఆర్ ఒక పెద్ద భూతం**

కేంద్రం చట్టం రూపంలో తీసుకొచ్చిన ఎస్ఐఆర్ ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో అక్కడ 30 నుంచి 35 శాతం ఓట్లను ఫేక్ ఓట్లుగా చిత్రీకరించి వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా వాటిని వంకగా చూపి ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్నారు, ఇప్పటికే బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి బీజేపీ సక్సెస్ అయిందని, అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారని హెచ్చరించారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు.

నిన్న ఓట్లు.. నేడు ఏకంగా సీట్లే దొంగతనం రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆమెకు అవసరమైన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, అయినా కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి ఎన్నికల అధికారులపై బీజేపీ తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేసిందని తెలిపారు. ఈ రకంగా కాంగ్రెస్‌కు దక్కాల్సిన రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారన్నారు. నిన్నటివరకు ఓట్లను దొంగిలించిన బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి దిగజారిందని నిప్పులు చెరిగారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థలను బీజేపీ వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. సీబీఐ, ఈడీ, ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నదని, దేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన కుట్రలు సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి**

ఈనెల 25 నుంచి జూలై 24 వరకు నెల రోజులపాటు నిర్వహించే ఓట్ మ్యాపింగ్ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్‌లలో ఉండే మన వాళ్లు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉందన్నారు. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలని సూచించారు. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడలాగా కాపాడుకోవాలి అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన నేత రాహుల్ గాంధీకి కార్యకర్తలు సైనికుల్లా అండగా నిలబడాలని, ఎసఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ , ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బిఎలఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలకు అమావాస్య గ్రహణం!

మొదటిపేజీ తరువాయి

కావడంతో పిల్లలను బడికి పంపడానికి తలిదండ్రులు అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభం బాగుండాలన్న ఆలోచనతో అమావాస్య రోజు పిల్లలను పాఠశాలలకు పంపడానికి ఇష్టపడటం లేదు. దింతో రాష్ట్ర వ్యాప్తంగా మొదటోరోజు పాఠశాలలో హాజరు శాతం అనూహ్యంగా తగ్గే అవకాశం ఉంది. మొదట ప్రభుత్వం జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభించాలని అనుకున్నప్పటికీ , ప్రారంభం ఐన మరుసటి రోజు నుండి రెండ్రోజులపాటు, శని ఆదివారాలు సెలవులు రానుండటంతో తేదీలో మార్పు చేసారు. అయితే 15న సోమవారం రావడమే ప్రభుత్వ నిర్ణయానికి కారణమయ్యింది. కాని ఆ రోజు అమావాస్య రావడంతో ఇప్పుడు పాఠశాలల ప్రారంభ తేదీని మార్చాలన్న డిమాండ్ పెరిగింది. ప్రజలు డిమాండ్ కు ప్రభుత్వం తలొగ్గుతుందా అనేది వేచి చూడాలి. ఏది ఏమైనా అమావాస్య మూలంగా ఆరంభమే పిల్లలకు కష్టంగా మారొద్దన్నా తలిదండ్రుల ఆలోచన పాఠశాల హాజరు శాతాన్ని తగ్గిస్తుందని చెప్పొచ్చు.



## గంటల ఆధారిత అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**గజ్వేల్ జూన్ 12 (సిరి న్యూస్ )**

కొండపాక మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో గంటల ఆధారిత అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.నాగార్జునసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు 6 నుండి 8వ తరగతి వరకు బోధించడానికి (టీజీటీ తెలుగు) మరియు (టీజీటీ గణితం ) అలాగే 9 నుండి 12వ తరగతి వరకు బోధించడానికి (పిజిటి తెలుగు )(పిజిటి ఇంగ్లీష్ )(పిజిటి హిందీ) పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.టిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో బీఈడీ, టెట్ అర్హత కలిగి ఉండాలని అలాగే పిజిటి పోస్టులకు పీజీ మరియు బిఈడి కలిగి ఉండాలన్నారు ఆసక్తిగల అభ్యర్థులు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఈ దరఖాస్తులు జూన్ 13 నుండి జూన్ 19 వరకు స్వీకరించబడి జూన్ 20న పాఠశాలలో డెమో నిర్వహిస్తామన్నారు వివరాలకు 9963360524 నంబర్ ని సంప్రదించాలని కోరారు

## జొన్నల కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ



**మునిపల్లి, జూన్ 12 (సిరి న్యూస్)**

మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని సీసీఐ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ ఏ ఆంజనేయులు బీఎం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతుల వద్ద ఉన్న జొన్నలను త్వరితగతిన కొనుగోలు చేసి, లారీల కొరత కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మార్క్‌ఫెడ్ అధికారులకు సూచించారు. రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.అదేవిధంగా బుదేరా డీసీఎంఎస్ గోదాంలో జొన్నల నిల్వలు పూర్తిగా నిండిపోవడంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా కంకోల్ రైతు వేదిక వద్ద ప్రత్యామ్నాయంగా జొన్నల కొనుగోళ్లు నిర్వహిస్తున్నట్లు డీసీఎంఎస్ వినోద్ కుమార్ తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు ఇబ్బందులు పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లోడి సతీష్, కంకల్ గ్రామ సర్పంచ్ మమతా నాగేష్, రైతు జి. శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.

### జిల్లా సహకార అధికారి పద్మ



**రామాయంపేట, జూన్ 12 (సిరి న్యూస్)**

ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని జిల్లా సహకార అధికారి పద్మ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెల్మెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆమె నిశితంగా పరిశీలించారు. రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం వివరాలు, తూకాలు, బార్‌కోడింగ్, గన్ని బ్యాగుల లభ్యతపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ నిబంధనల ప్రకారం సేకరించాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్రంలో సేకరించిన ధాన్యాన్ని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా, త్వరితగతిన రైస్ మిల్లులకు లారీల్లో రవాణా చేయాలని ఆదేశించారు. రైతులు పండించిన పంటను త్వరగా అమ్ముకునేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ధాన్యం రవాణాలో ఎలాంటి ఆలస్యం జరిగినా సహించేది లేదన్నారు.

## 327 భవనానికి స్థలం కేటాయించండి

**సంగారెడ్డి,జూన్ 12 సిరి న్యూస్:**



సంగారెడ్డి పట్టణంలో విద్యుత్ శాఖలోని 327 సంఘ భవనానికి నిధులు కేటాయించాలని ఐఎన్టీయుసి 327 నాయకులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిశారు 327 టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 327 యూనియన్ కార్యాలయం మరియు కార్మిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం సంగారెడ్డి మరియు పరిసర ప్రాంతాల్లో 1500 గజాల స్థలాన్నికేటాయించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కు మెమోరాండం ఇచ్చారు.కార్మికుల సంక్షేమం, యూనియన్ అభివృద్ధి కి మరియు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.

# విద్యార్థులు ఉన్నా... మూతపడిన ప్రభుత్వ పాఠశాల

- **ప్రైవేటు విద్యకే రామ్ రెడ్డిబావి గ్రామస్థుల మొగ్గు**
- **పాఠశాల కోసం నిర్మించిన భవనంలో అంగన్వాడీ నిర్వహణ**
- **విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాల ప్రారంభమయ్యేనా?**

**గుమ్మడిదల సిరి న్యూస్**

ఒకప్పుడు గ్రామ ప్రజలకు విద్యాబుద్ధులు నేర్పి ఎందరో ఉన్నత స్థానాలకు చేరేలా చేసిన ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎదిగిన వారే, నేడు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతుండటంతో గుమ్మడిదల మండల పరిధిలోని రామ్‌రెడ్డిభాయ్ ప్రభుత్వ పాఠశాల మూతపడింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభించే దిశగా ఆలోచనలు చేస్తున్న నేపథ్యంలో రామ్‌రెడ్డిభాయ్ గ్రామం ప్రభుత్వ విద్యపై మారుతున్న సామాజిక దృక్పథానికి అద్దం పడుతోంది. గ్రామంలో దాదాపు అందరూ చదువుకున్న వారే. వ్యవసాయ పనుల్లో నిత్యం బిజీగా ఉండే ఈ గ్రామ ప్రజలు ఆర్థికంగా కూడా స్థిరపడినవారే. అయితే తమ పిల్లలందరినీ ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తుండటంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా మూతపడింది. పాఠశాల నిర్వహణ కోసం నిర్మించిన భవనం ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రంగా వినియోగంలో కొనసాగుతోంది. నిత్యం ఈ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాలకు కూరగాయ పంటలతో పాటు పాలను కూడా భారీ మొత్తంలో పంపుతారు.గుమ్మడిదల మండల పరిధిలోని రామ్‌రెడ్డిభాయ్ గ్రామపంచాయతీలో విద్యార్థుల కొరత వల్ల కాదు, తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో వచ్చిన మార్పు కారణంగా ప్రభుత్వ పాఠశాల మూతపడింది. గ్రామంలో చదువుకునే వయస్సు గల విద్యార్థులు ఉన్నప్పటికీ, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. ప్రతిరోజూ ఈ గ్రామం నుంచి సుమారు 60 నుంచి 70 మంది విద్యార్థులు మేడ్చల్, కాళ్లకల్, గుమ్మడిదల ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి విద్యనభ్యసిస్తున్నారు. దీంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు కొన్ని సంవత్సరాలుగా తాళం వేయడంతో పాటు పాఠశాల భవనమే అంగన్వాడీలు భవనంగా మారిపోయింది. ప్రస్తుతం గ్రామంలో ఉన్న ప్రజల్లో చాలామంది, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల



నాయకులు సైతం ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నవారే. అయితే, తమ పిల్లల విషయంలో మాత్రం ప్రభుత్వ పాఠశాలను పక్కనబెట్టి ప్రైవేట్ పాఠశాలలకే ప్రాధాన్యం ఇస్తుండటం గమనార్హం. ప్రభుత్వ విద్య ద్వారా ఎదిగిన వారే నేడు ప్రభుత్వ విద్యపై విశ్వాసం చూపకపోవడం చర్చనీయాంశంగా మారింది.

### నాణ్యమైన విద్య అందిస్తున్న

ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన, విద్యార్థులకు ఉచితంగా అందుతున్న పలు సంక్షేమ సదుపాయాలు ఉన్నప్పటికీ, తమ పిల్లల భవిష్యత్తు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే మెరుగ్గా ఉంటుందనే భావనతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం కూడా ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఆర్థికంగా స్థిరపడిన ఈ గ్రామ ప్రజలు వ్యవసాయాన్నే ప్రధాన జీవనోపాధిగా కొనసాగిస్తున్నారు. వివిధ రకాల పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాల పట్ల ఆసక్తి చూపకపోవడానికి అసలు కారణమేమిటనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన అనేక మంది వ్యక్తులను గుర్తు చేసుకుంటూ, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో మళ్లీ నమ్మకం పెరగాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మత్తు పదార్థాలను నియంత్రించాలి ..

- **రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించొద్దు.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**రామాయంపేట, (మెదక్) జూన్ 12 (సిరి న్యూస్)**





శుక్రవారం మెదక్ కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు ,మత్తు పదార్థాల నిర్మూలనపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, యువతలో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, చట్ట విరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ, ఈ వేణు, డీఎస్పీలు ,జిల్లా రవాణా శాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీఎల్ఏల అవగాహన మరియు శిక్షణ సదస్సులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.

**కొంపల్లి.జూన్,12 (సిరి న్యూస్).**



కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని మరియు రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు పలు పథకాలతో తెలంగాణ రాష్ట్రం పని చేస్తుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు కొంపల్లిలోని ఎస్.ఎన్.ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్ఏ అవగాహన మరియు శిక్షణ సదస్సు కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీంతో పాటు ఏ.ఐ.సి.సి నుండి మరికొంత మంది పాల్గొని ప్రారంభించారు.సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల (BLA) పాత్ర అత్యంత కీలకమని అన్నారు.నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు,ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ ( SIR) కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ శిక్షణ సదస్సులో స్థానిక ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి.కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్కాం.గ్రెస్ నాయకులు భూపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కిషోర్ రెడ్డి,మైపాల్ రెడ్డి.మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,స్థానిక డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గుమ్మడిదల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- **అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ యాదగిరి**

**గుమ్మడిదల, జూన్ 12 ( సిరి న్యూస్):**

గుమ్మడిదల మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో గుమ్మడిదల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా జీవరత్నం, నాగేష్ చారి, ప్రధాన కార్యదర్శిగా పడమటి నరేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా భాను చందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమమే తమ కమిటీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. గుమ్మడిదల ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వారి అభ్యున్నతికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, బీమా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గుమ్మడిదల ప్రెస్ క్లబ్‌ను జిల్లాలోనే ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కులకర్ణి రవీందర్, ఆనంద్, శేఖర్, రవీందర్ చారి, నాయుడు తదితరులతో పాటు పలువురు జర్నలిస్టులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# లైంగిక దాడి నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

- విశ్వహిందూ పరిషత్ డిమాండ్.

**రామాయంపేట, జూన్ 12 (సిరి న్యూస్)**

ఖమ్మం జిల్లాలో 12 సంవత్సరాల హిందూ మైనర్ బాలికపై జరిగిన అత్యంత అమానుషమైన హత్యాచార ఘటనపై విశ్వహిందూ పరిషత్ (VHP) మరియు బజరంగ్ దళ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘాతుకానికి ఒడిగట్టిన నిందితుడు మహమ్మద్ గౌస్‌ను ప్రభుత్వం తక్షణమే ఎన్‌కౌంటర్ చేయాలని వీహెచ్‌పీ రామాయంపేట శాఖ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత సత్సంగ్ సహ ప్రముఖ్ పుట్టి మల్లేశం మాట్లాడుతూ.. సమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబం తీవ్ర పేదరికంలో ఉందని, వారికి పూర్తి న్యాయం జరిగే వరకు విశ్వహిందూ పరిషత్ అన్ని విధాలా అండదండలుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.నిందితుడు మహమ్మద్ గౌస్ బాలికపై హత్యాచారానికి ఒడిగట్టి, ఆపై సాక్ష్యాలు లేకుండా చేసేందుకు ఆమెను రెండవ అంతస్తు నుండి కిందకు పడేశాడని వీహెచ్‌పీ నేతలు ఆరోపించారు. తనకు ఏమీ తెలియనట్లు నాటకమాడిన నిందితుడి పాపం.. బాలిక మేనమామ చొరవతో బయటపడిందని తెలిపారు. ఇలాంటి జిహాదీ మానసిక స్థితి ఉన్న నేరస్థుడిని కఠినంగా శిక్షించడంలో ప్రభుత్వం వెనకాడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాల వల్లే హిందువులపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని పుట్టి మల్లేశం మండిపడ్డారు. ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, ఇంతటి దారుణం జరిగితే ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హిందువుల ప్రాణాలకు, భద్రతకు విలువ లేకుండా పోతోందని, మీడియా కూడా ఈ ఘోరాన్ని తగిన రీతిలో చూపించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే,



హిందూ సమాజమే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తుందని హెచ్చరించారు.ఈ అమానుష ఘటనపై విశ్వహిందూ పరిషత్ ప్రభుత్వం ముందు ప్రధాన డిమాండ్లను ఉంచింది. హత్యాచార నిందితుడు మహమ్మద్ గౌస్‌ను చట్టపరంగా తక్షణమే కఠినంగా శిక్షించాలని లేదా ఎన్‌కౌంటర్ చేయాలని స్పష్టం చేసింది. అత్యంత పేద కుటుంబానికి చెందిన బాధితులకు ప్రభుత్వం భారీ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, అలాగే రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన విచారణ జరిపించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ ప్రఖండ ఉపాధ్యక్షులు గబ్బుల వెంకటేశం గుప్తా,జిల్లా శారీరక్ ప్రముఖ్ పోచమ్మల ప్రసాద్, పట్టణ బజరంగ్ దళ్ సాహసం యోజక్ చింతల రేవంత్ మరియు ఇతర కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైంగిక దాడి నిందితుడిని ఎన్‌కౌంటర్ చేయాలి

- ముగిసిన టీజీఐఐసీ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్
- విజేతలకు బహుమతులు అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి




గచ్చిబౌలి, సిరి న్యూస్: టీజీఐఐసీ ఉద్యోగుల క్రీడా సంబరాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన స్పోర్ట్స్ మీట్.. మూడో రోజైన శుక్రవారం ఉద్యోగుల రంగురంగుల సాంస్కృతిక వేడుకలతో ముగిసింది. గచ్చిబౌలి ఐఎస్‌బీలోని ఖేంకా ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ ముగింపు వేడుకల్లో సంస్థ సిబ్బంది, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముగింపు వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో టీజీఐఐసీ ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సిబ్బంది అంతా కలిసి డాన్స్‌లు చేస్తూ, పాటలు పాడుతూ రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు. విధి నిర్వహణలో ఉండే ఒత్తిడిని మర్చిపోయి ఉల్లాసంగా వేడుకలను జరుపుకున్నారు. అనంతరం, గత రెండు రోజులుగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శశాంకలు ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని, ఇలాంటి సమయంలో వీలైనప్పుడల్లా తమ హాబీలకు పదును పెట్టాలని సూచించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మానసిక ఉల్లాసం పెరిగి, పనిలో మరింత ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు. ఈ ముగింపు వేడుకల కార్యక్రమంలో టీజీఐఐసీ ఈడీలు పవన్, వీరారెడ్డిలతో పాటు సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో నగరమా.. మారుమూల గ్రామమా..?

- రామచంద్రాపురంలో విద్యుత్ కోతలపై ఐలేష్ ఆగ్రహం
- విద్యుత్ వ్యవస్థను ఆధునికీకరించాలని డిమాండ్
- సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు హెచ్చరిక

**రామచంద్రాపురం, జూన్ 12 (సిరి న్యూస్):**

రామచంద్రాపురం పట్టణంలో నెలకొన్న తీవ్రమైన విద్యుత్ కోతలు, తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పటాన్‌చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన టీజీఎస్‌పీడీసీఎల్ పటాన్‌చెరు డివిజనల్ ఇంజనీర్ భాస్కర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ, ఆర్‌సీ పురం, భారతీనగర్ డివిజన్లలో గత కొన్ని నెలలుగా తరచూ విద్యుత్ కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. స్వల్పంగా మేఘావృతమైనా, చిన్నపాటి గాలులు వీచినా, తేలికపాటి వర్షం కురిసినా విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.రామచంద్రాపురం మెట్రోపాలిటన్ ప్రాంతంలో భాగమా లేక మారుమూల గ్రామమా అనే సందేహం కలిగే పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. స్థానిక ప్రజలు, వ్యాపార సంస్థలు ప్రతి నెలా కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు, ఇతర రుసుములు చెల్లిస్తున్నప్పటికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడం లేదని విమర్శించారు.పట్టణీకరణ పెరుగుతున్నా విద్యుత్ మౌలిక సదుపాయాలను ఆధునికీకరించడంలో అధికారులు విఫలమయ్యారని, పాత విద్యుత్ వ్యవస్థనే కొనసాగించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రామచంద్రాపురం విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఆధునికీకరించి ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐలేష్ హెచ్చరించారు.



# చెరువుల రక్షణే ధ్యేయం






- పెద్ద చెరువు పరిసరాల క్లీన్ అండ్ గ్రీన్
- జలవనరుల రక్షణ జీవకోటి రక్షణ
- టీజీఎస్ పిఎస్ స్వచ్ఛభారత్ కార్యక్రమం

**అమీన్ పూర్ జూన్ 12 సిరి న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోనీ తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ టి జి ఎస్ పి ఎస్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం అమీన్పూర్ పెద్ద చెరువు పరిసరాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిహెచ్ఎంసి సిబ్బంది పారిశుద్ధ కార్మికుల సమన్వయంతో ఈ పారిశుద్ధ్య డ్రైవ్ కొనసాగింది.ట్రైనింగ్ అకాడమీ డిఎస్పి కృష్ణయ్య మాట్లాడుతూ అమీన్పూర్ పెద్ద చెరువు జీవైవిధ్యానికి బయో డైవర్సిటీ, వలస పక్షులకు నిలయమైన అమీన్పూర్ పెద్ద చెరువు కాస్త ప్లాస్టిక్, మరియు కాలుష్యం వ్యర్థాలతో డ్రైనేజ్ మురుగునీరుతో కాలుష్య బారిన పడకుండా కాపాడేందుకు టీజీఎస్పీఎస్ ఈ మెగా క్లినిక్ డ్రైవ్ ను చేపట్టిందని తెలిపారు.శ్రమదానంతో ఆదర్శం పోలీస్ ఉన్నత అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు అందరూ స్వయంగా చేతులు కలిపి చెరువు పరిసరాలు పేరుకుపోయిన ప్లాస్టిక్ బాటిల్ కవర్లు ఇతర వ్యర్థాలను తొలగించి పారివరణ ప్రేమికులకు ఆదర్శంగా నిలిచారు. ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన కేవలం శుభ్రం చేయడమే కాకుండా చెరువు పరిసర ప్రాంతాల ప్రజలకు సందర్శకులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే నష్టాలపై పోలీసు సేన ప్రత్యేకంగా అవగాహన కల్పించింది. భవిష్యత్తు తరాలకు పిలుపు జల వనరులను కాపాడుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రతి ఒక్కరూ తమ పరిశ్రమ స్వచ్ఛందంగా ఉంచుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిజిఎస్ పిఎస్ డైరెక్టర్ శ్రీమతి స్వాతి లక్రా, సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ శ్రీ జన, ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధిపై గీతం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

## ‘జూన్ 2026 సెషన్ సిరీస్’ ప్రారంభం



**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 12,(సిరి న్యూస్):**

నైపుణ్యాభివృద్ధి, కెరీర్ పురోగతి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, ప్రపంచ ఉన్నత విద్యావకాశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ‘జూన్ 2026 సెషన్ సిరీస్’ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ విషయాన్ని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్‌లోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాల విభాగం (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా అనలిటిక్స్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలు, అభివృద్ధి చెందుతున్న కెరీర్ రంగాలపై నిపుణులు, పూర్వ విద్యార్థులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయనున్నారు.పరిశ్రమలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యావకాశాలను అన్వేషించడం, భవిష్యత్ వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డాక్టర్ రోజీనా మాథ్యూ తెలిపారు. ఇప్పటివరకు టీఎంసీజీ ఆధ్వర్యంలో 149 నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి వందలాది మంది విద్యార్థులకు మార్గదర్శనం చేసినట్లు ఆమె వెల్లడించారు.

# కళ్యాణ లక్ష్మి దరఖాస్తులకు గెజిటెడ్ సంతకాల కష్టాలు

## కౌన్సిలర్ ఆకుల మాధవి

**గుమ్మడిదల, జూన్ 12(సిరి న్యూస్) :**



కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే అర్హులైన లబ్ధిదారులు గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుమ్మడిదల పురపాలక సంఘం 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల మాధవి ఆరోపించారు. ఆమె మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం కింద అర్హత ఉన్న, పదిమంది సమక్షంలో వివాహం జరిగినట్లు ఫొటోలు ఉన్న దరఖాస్తు పత్రంపై గెజిటెడ్ అధికారి సంతకం తప్పనిసరి అని అధికారులు చెబుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు సంతకాలు చేసేందుకు ముందుకు రావడం లేదని ఆమె తెలిపారు. పథకం మంజూరైన తర్వాత చెక్కుల పంపిణీలో పాల్గొనే అధికారులు కూడా ఈ విషయంలో సహకరించడం లేదని విమర్శించారు. గెజిటెడ్ అధికారుల సంతకాలు చేయకపోవడంతో అర్హులైన పలువురు లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ఆకుల మాధవి కోరారు.

# ఇసుక కుప్ప సీజ్



**పాపన్నపేట జూన్ 12 (సిరి న్యూస్)**

మండల పరిధిలో గల పోడ్చెన్ పల్లి గ్రామ శివారు మంజీరా నది నుండి సుమారుగా మూడు ట్రాక్టర్ల నిల్వ ఉంచిన ఒక ఇసుక నిలువని గుర్తించినాము, మరియు ఇట్టి ఇసుక నిలువ గురించి గ్రామంలో విచారించగా ఎటువంటి సమాచారం లభించలేదు. కావున ఇట్టి ఇసుక నిలువ అక్రమమైనది అని తెలిసినది. గ్రామ పాలన అధికారి సమక్షంలో సీజ్ చేసి అతని సంరక్షణలో ఉంచనైనది.

# మేళ్ల చెరువు బఫర్ జోన్‌లో ఆక్రమణలు..?

## రాత్రివేళల్లో మట్టి నింపివేతపై ఆందోళన..!

## ఫిర్యాదులు చేసినా స్పందించని ఇరిగేషన్ శాఖ..!

**రామచంద్రపురం, జూన్ 12 (సిరి న్యూస్):**




తెల్లాపూర్‌లోని మేళ్ల చెరువు బఫర్ జోన్‌లో ఆక్రమణలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రివేళల్లో భారీ టిప్పర్ల ద్వారా మొరం, నల్లమట్టి తరలించి చెరువు కట్ట వెనుక భాగంలోని బఫర్ జోన్‌ను పూడ్చివేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై జూన్ 1న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా, జూన్ 4న ఇరిగేషన్ శాఖకు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో భారీ టిప్పర్లతో బఫర్ జోన్‌లో మట్టి నింపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువు పరిరక్షణ బాధ్యత ఇరిగేషన్ శాఖదేనని, అయినా స్పందన లేకపోవడంపై గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మట్టి నింపివేతను నిలిపివేసి, ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య



- డిజిటల్ సౌకర్యాలతో కళాశాలల అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 12, (సిరి న్యూస్):**

ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానెల్స్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో డిజిటల్ సౌకర్యాలను విస్తరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన, మెరుగైన మౌలిక వసతులు కల్పించడం వల్ల ప్రతి సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. త ల్లిద ండ్రులు, ఉపాధ్యాయులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విద్యార్థులు కష్టపడి చదవాలని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వంగరి అశోక్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




# జగ్గారెడ్డి దమ్ముంటే ఆ 'ఇంటి దొంగ' పేరు బయటపెట్టు

- మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది సీఎం వర్గమే
- నిజాలు చెబితే ఉలికిపాటెందుకు?
- నాడు రేవంత్‌ను తిట్టి.. నేడు పదవి కోసం వంత పాడుతున్నావు
- రూ. 100 కోట్ల గెస్ట్ హౌస్, టెండర్ల అవినీతిపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్

**సంగారెడ్డి, సిరి న్యూస్:**



బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే రాజకీయం మానుకుని, ముందు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మీనాక్షి నటరాజన్‌కు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారే తప్ప, ఆమె నామినేషన్ ప్రక్రియను అడ్డుకునేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులేనన్న ఆరోపణలపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న ఒక వ్యక్తే మీనాక్షికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎవరైనా కోవర్టులు ఉంటే తొద్కలు తీస్తామని జగ్గారెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని.. నిజంగా అంత దమ్ముంటే ముందుగా సీటు రాకుండా అడ్డుకున్న ఆ ముఖ్యమంత్రి అనుచరుడైన కోవర్టు పేరును బయటపెట్టాలని చింతా ప్రభాకర్ సవాల్ విసిరారు. మీనాక్షి నటరాజన్ ద్రోహం వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలన్నారు. గతంలో రేవంత్ రెడ్డిని టీడీపీ కోవర్ట్ అని, కాంగ్రెస్ పార్టీని నాశనం చేయడానికి వచ్చిన బ్లాక్‌మెయిలర్ అని గాంధీ భవన్ మెట్ల మీద కూర్చొని తిట్టిన జగ్గారెడ్డి.. ఈ రోజు పదవి కాపాడుకోవడం కోసం వంతపాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. సంగారెడ్డిలో ఓడిపోయిన జగ్గారెడ్డికి, ఆరు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన హరీష్ రావును విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. హరీష్ రావు ఆధారాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రజల ముందుకు తెస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కోసం రూ.100 కోట్లతో నిర్మిస్తున్న గెస్ట్ హౌస్, యూనిఫాం టెండర్లు, హెలికాప్టర్ అద్దె ఖర్చులు వంటి అంశాలపై హరీష్ రావు లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# విధులు నిర్వహిస్తుండగా ప్రమాదానికి గురైన కార్మికుడు

- గుమ్మడిదల మైత్రి డ్రగ్స్ టెక్నాలజీ సెంటర్ లో
- చికిత్స పొందుతూ మృతి చెందిన ప్రవీణ్ కుమార్
- మృతుడు హత్నూర మండలం కాసాల గ్రామం
- మూడు రోజుల క్రితం పరిశ్రమలో ప్రమాదం
- విషయం బయటకు రాకుండా గోప్యంగా ఉంచిన పరిశ్రమ యజమాన్యం

**గుమ్మడిదల జూన్ 12 (సిరి న్యూస్ )**



పరిశ్రమల్లో అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత మూడు రోజుల క్రితం పరిశ్రమలో పనిచేస్తూ గురైన కుటుంబ సభ్యులకు గానీ ఎవరికి సమాచారం ఇవ్వకుండా వెలుగులోకి రాకుండా పరిశ్రమ యజమాన్యం గోప్యంగా ఉంచింది. తోటి కార్మికుల కథనం ప్రకారం గుమ్మడిదల పురపాలక సంఘం పారిశ్రామిక ప్రాంతంలోని మైత్రి డ్రగ్స్ టెక్నాలజీ సెంటర్ లో పనిచేస్తున్న కార్మికుడు ప్రవీణ్ కుమార్ మృతి చెందాడు. మెదక్ జిల్లా హత్నూర మండలం కసాల గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (25) పరిశ్రమలో రెండవ షిఫ్ట్ లో పనిచేస్తుండగా ఒక్కసారి అస్తవ్యస్థకు గురైనట్లు తోటి కార్మికులు తెలిపారు. వెంటనే స్థానిక ఉన్న మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు అందుకని పరిస్థితి రోజుకు విషమించడంతో నిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తెల్లవారుజామున పరిస్థితి విషమించడంతో మరణించినట్లు డాక్టర్లు తెలిపినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**కార్మికుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ?**

రసాయన పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు విధులను నిర్వహించుకొని ఇంటికి చేరేవరకు భయాందోళనకు గురిగా వలసిన పరిస్థితి ఎదురవుతుందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు నిత్యం ఏదో ఒక పరిశ్రమలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని రసాయన పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు భద్రత లేకుండా పోయిందని వారు ఆపోతున్నారు. ఈ సమయంలో పరిశ్రమంలో ఏది జరుగుతుందో తెలియని పరిస్థితి ఎదురవుతుందని పరిశ్రమ యజమాన్యాల సైతం కార్మికులకు సరైన సదుపాయాలు కల్పించలేకపోతున్నారని కార్మికుల కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ పరిశ్రమంలో కార్మికుడు మృతి చెందినంతవరకు కూడా విషయం బయటకు రాకుండా పరిశ్రమ యజమాన్యం బయటకు తెలియకుండా ఉంచడంతో తోటీ కార్మికులు ఆవేదన గురవుతున్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే హైదరాబాద్ బాగుండేది

- కేటీఆర్ కు తమ సమస్యలను వివరించిన శ్వేతశుభం రెసిడెన్సి కాలనీవాసులు:

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 12, (సిరి న్యూస్ ):**

కేటిఆర్‌తో సమస్యలను పంచుకున్న కొంపల్లి శ్వేతశుభం రెసిడెన్స్ నివాసులు. బిఆర్ఎస్ పాలనలోనే హైదరాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసిన నివాసితులు తమ సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడంతో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని వాపోయారు. శుక్రవారం నంది నగర్‌లోని తన నివాసంలో కెటిఆర్‌ను కలిసిన కొంపల్లి సర్కిల్ శ్వేతా శుభం రెసిడెన్సీ ఐటీ ఉద్యోగులు తమ సమస్యలను ప్రస్తావించారు. బిఆర్ఎస్ హయాంలో రోజువారీ త్రాగునీటి సరఫరా జరిగేదని, ప్రస్తుతం నాలుగైదు రోజులకోసారి తక్కువ ప్రెజర్‌తో సరఫరా చేస్తున్నారని వివరించారు. బోయిన్‌పల్లి నుంచి సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు చేపట్టిన ఫ్లైఓవర్ పనులు సంవత్సరన్నర నుంచి నిలిచిపోయాయని తెలిపారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అసెంబ్లీతో పాటు వివిధ వేదికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు మెట్రో పనులు ప్రారంభం కాలేదని, దీంతో పెరుగుతున్న ట్రాఫిక్‌తో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నివేదించారు. కెటిఆర్ స్పందిస్తూ.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్ నగరానికి విస్తృతంగా మౌలిక సదుపాయాలు కల్పించామని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం మౌలిక వసతుల నిర్వహణ సరిగా చేయడం లేదని విమర్శించారు. శ్వేతా శుభం రెసిడెన్స్ నివాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులు, త్రాగునీటి సరఫరా, మెట్రో సాధిస్తామని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేదు

- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 12, (సిరి న్యూస్):**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో ఇటీవల శంకుస్థాపన చేసిన రూ.75 కోట్ల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు.ఈ సందర్భంగా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయాన్ని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను వెంటనే బ్లాక్‌లిస్ట్‌లో చేర్చి, తిరిగి టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఇస్నాపూర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం త్వరలోనే 10 ఎకరాల స్థలంలో బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అదే విధంగా ప్రతి మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్ల వ్యయంతో ఫంక్షన్ హాల్స్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు అందించనున్నాయని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ పాలక వర్గాలకు సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## చెరువులపై పెత్తనం..రాత్రిపూట అక్రమంగా చేపలు పడుతూ పట్టణాలకు తరలించడంపై ప్రజల మండిపాటు

- పిడిసిల్ల గ్రామంలో ధర్నా చేపట్టిన ప్రజలు
- ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సర్పంచ్ నైనకంటి మమత-ప్రభాకర్ రెడ్డి

**ఉమ్మడి వరంగల్ బ్యూరో, జూన్ 12, (సిరి న్యూస్ )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో ఉన్న చెరువులపై ఒక వ్యక్తి గత కొన్నేళ్లుగా పెత్తనం చెలాయిస్తూ..అందులోని చేపలను రాత్రిపూట అక్రమంగా పడుతూ..పట్టణ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆ వ్యక్తిపై మండిపడుతున్నారు. పిడిసిల్ల, ఎల్లారెడ్డి పల్లి గ్రామాల పరిధిలో ఉన్న చెరువులలో ప్రభుత్వం వేస్తున్న చేప పిల్లలను ఆయా గ్రామాలలో ఉన్నటువంటి మత్స్యకారులు అట్టి చేపలను పట్టి ఉపాధిని మెరుగుపరచుకోవాల్సి ఉంది. కానీ ఆయా గ్రామాలలో మత్స్యకారులు లేనందున చెరువులలో వేస్తున్న చేప పిల్లలు పెద్దవగానే, ఆయా గ్రామాల సర్పంచ్ లు టెండర్ ద్వారా వేరే గ్రామాలకు చెందిన మత్స్యకారులకు అప్పగించాల్సి ఉంటుంది. టెండర్ ద్వారా వచ్చిన అట్టి డబ్బులను గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనిచేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా ఒక వ్యక్తి మాజీ మండలా లీడర్ తన ఇష్టారాజ్యంగా చెరువులపై పెత్తనం చెలాయిస్తూ.. అందులోని చేప పిల్లలను పడుతూ..పట్టణ ప్రాంతాలకు తరలించి.. లక్షలాది రూపా యల ప్రజల సొమ్మును కాజేస్తున్నాడని ఆరోపిస్తూ ఆయా గ్రామాల ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తూ..రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి..ధర్నాలో పాల్గొన్న పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి మమత–ప్రభాకర్ రెడ్డి దంపతులు మాట్లాడారు. ఒక ప్రైవేట్ వ్యక్తి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ.. రెండు గ్రామ పంచాయతీల పరిధిలో గల చెరువులలో అక్రమంగా చేపలు పడుతూ..ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాడని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ఆ చెరువులలో లభించే చేపలను గ్రామ పంచాయతీల హక్కుగా పరిగణించి.. టెండర్లను చేపట్టి, చేపలను పట్టి, వాటిని అమ్ముకునేందుకు గ్రామపంచాయతీలకు అధికారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలి

- అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ప్రతినిధి, జూన్ 12, (సిరి న్యూస్ ):**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన "అరైవ్-అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు నిబంధనల ఉల్లంఘన వల్ల జరిగే ప్రమాదాలను వీడియోల ద్వారా ప్రదర్శించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్ వంటి కారణాలతో జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్, గంజాయి వినియోగం యువతపై చూపే దుష్ప్రభావాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎలా చేయాలో నిపుణులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత రాజకీయాలకు అతీతమైన సామాజిక బాధ్యత అని అన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులను తొలి గంటలో ఆసుపత్రికి చేర్చిన వారికి కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహకంతో పాటు రహవీర్ అవార్డు అందజేస్తోందని తెలిపారు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, డ్రగ్స్‌కు దూరంగా ఉండడం ద్వారా సమాజాన్ని సురక్షితంగా ఉంచవచ్చన్నారు. అనంతరం ప్రజలతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించి, ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు, వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. వర్షాకాలంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెవులు శుభ్రం చేసుకుంటున్నారా..
# ఇలా ట్రై చేయండి



చెవులు మన శరీరంలో అత్యంత సున్నితమైవి. చెవులు శుభ్రంగా ఉంచుకోవడం కోసం చాలా మంది చాలా సార్లు అగ్గిపుల్ల లేదా పలుచని చెక్కతో శుభ్రం చేస్తుంటారు. ఇది సంక్రమణ ప్రమాదాన్ని పెంచుతుంది. చెవికి సంబంధించిన పెద్ద సమస్య ఉండవచ్చు. వైద్యుల ప్రకారం, ప్రజలు కొన్ని సాధారణ ఇంటి నివారణలను అనుసరించడం ద్వారా ఇంట్లో వారి చెవులను సురక్షితంగా శుభ్రం చేసుకోవచ్చు.




చెవులు శుభ్రం చేసేటపుడు ఎప్పడూ పదునైన వస్తువులను ఉపయోగించవద్దన్నారు. ఇది అంతర్గత చెవి గాయానికి కారణం కావచ్చు. పూర్వకాలంలో, ప్రజలు తమ చెవుల్లో కొన్ని చుక్కల ఆవాల నూనె వేసి చెవులను శుభ్రం చేసుకునేవారు. ఇలా చేయడం వల్ల చెవిలోని మురికిని తొలగించడం సులభం అవుతుంది. డిస్టిల్డ్ వాటర్ తో చెవులను కూడా శుభ్రం చేయవచ్చని కొంతమంది వైద్యులు సూచిస్తుంటారు. సమాన మొత్తంలో హైడ్రోజన్ పెరాక్సైడ్, స్వేదనజలం కలపండి. ఇప్పుడు ఈ ద్రావణంలో కాటన్ బడ్ ముక్కను ముంచి చెవిలో ఉంచి, చెవి లోపలికి చేరేలా తలను కొన్ని సార్లు వంచాలి. ఒకటి నుండి రెండు నిమిషాల తర్వాత, మీ తలను నిటారుగా చేసి, కాటన్ బడ్ లోని మరొక భాగంతో చెవిని శుభ్రద చేయండి.



అలోవెరా చర్మ సంరక్షణకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చర్మం చికాకును తగ్గించడం, మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. అలోవెరా జెల్ ముఖంపై అప్లై చేయడం ద్వారా తాజాదనం, గ్లో పెరుగుతుంది. అయితే పచ్చి కలబంద జెల్ అందరికీ పడదు. ఈ జెల్‌ని డైరెక్ట్‌గా అప్లై చేయడం వల్ల కొందరికి సమస్యలు పెరుగుతాయి. నేరుగా ముఖంపై అప్లై చేయడం వల్ల దుష్ప్రభావాలు ఏర్పడవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం...

# కలబంధ డైరెక్టుగా వాడాలంటే
# కొన్ని సూచనలు..

కలబందలో ఉండే లాటెక్స్ కొంతమందికి చర్మంపై అలెర్జీకి కారణమవుతుంది. అలోవెరా జెల్‌ను అలాగే అప్లై చేయడం వల్ల ముఖంపై దురద, ఎరుపు లేదా వాపు వంటి సమస్యలు వస్తాయి. ఈ లక్షణాలు మీ చర్మంపై కనిపిస్తే.. వెంటనే ఉపయోగించడం మానేయండి. పచ్చి కలబందలో కొన్ని సహజ ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి సున్నితమైన చర్మంపై చికాకును కలిగిస్తాయి. దీన్ని నేరుగా అప్లై చేయడం వల్ల చర్మంపై కొద్దిగా మంట లేదా కుట్టిన అనుభూతిని కలిగిస్తుంది. అలోవెరా జెల్‌ను అప్లై చేయడం వల్ల బలమైన సూర్యకాంతిలో చర్మంపై చికాకు లేదా ఎరుపును కలుగుతుంది. వడదెబ్బకు గురయ్యే అవకాశం పెరుగుతుంది. కొందరికి అలోవెరా జెల్‌ని పదే పదే చర్మంపై అప్లై చేయడం వల్ల తేమ పోతుంది.జెల్‌ను ముఖానికి ఎక్కువసేపు ఉంచితే మాత్రం చర్మం బాగా పొడిబారుతుంది. దీనివల్ల చర్మం మండుతున్న అనుభూతి కలుగుతుంది. అందుకే డైరెక్ట్ గా మొక్క నుంచి తీసిన కలబంద జెల్ ను వాడటానికి బదులుగా పలుచగా ఉన్న మార్కెట్ లో దొరికే కలబంద జెల్ ను వాడటం మంచిది. లేదా దాంట్లో అందుచేత వీలైతే కలబందకు రోజ్ వాటర్, టొమాటో రసం లేదా శెనగపిండి కలిపి అప్లై చేయండి.






# తులసి ఆకులతో
# దంతాలు మిల మిల

దంతాలు ముఖ సౌందర్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. పళ్ళు తెల్లగా ముత్యాల్లా మెరిసిపోవాలని చాలా మంది కోరుకుంటారు. దంతాలు తెల్లగా మెరిసిపోతే మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అదే పళ్ళు పాచి పట్టి పసుపు రంగులోకి మారితే.. చాలా ఇబ్బందిగా ఉంటుంది. అందరిలో ఉన్నప్పుడు నవ్వడానికి చాలా తంటాలు పడాల్సి ఉంటుంది. ఈ రోజుల్లో చాలా మంది దంతాలు పాచి పట్టి పసుపు రంగులోకి మారిపోతాయి. పళ్లు తోమే విషయంలో బద్ధకం, ఎప్పుడూ పడితే అప్పుడు తినడం, కెఫీన్ ఉండే డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం, సిగరెట్లు ఎక్కువగా తాగడం వల్ల దంతాలు పసుపు రంగులోకి మారతాయి.

ఇంకొందరు రోజూ రెండు పూటలా బ్రష్ చేస్తారు. కానీ, వారి పళ్ళు కూడా పసుపు రంగులోకి మారతాయి. ఇక, ఈ సమస్యలు ఉంటే చాలా మంది దంత వైద్యుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తారు. వేల రూపాయల్లో ఖర్చుపెడతారు. మీరు కూడా పసుపు దంతాలతో ఇబ్బంది పడుతుంటే.. వాటి తెల్లగా మార్చే సహజ ఇంటి చిట్కాలు ఉన్నాయి. కొన్ని సహజ పదార్థాలు, పెరట్లో దొరికే ఆకులు దంతాల పసుపు రంగును తగ్గిస్తాయి.

ఎన్నో పోషకాలు ఉంటాయి. తులసి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, క్రిమినాశక మూలకాలు ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాకి ఎంతో మేలు చేస్తాయి. తులసి ఆకుల్ని నమలడం వల్ల దంతాల్ని శుభ్రంగా ఉంచుకోవచ్చు. చిగుళ్ల ఆరోగ్యం కోసం తులసి ఆకుల్ని నమలాలి. తులసి ఆకులు నమలడం ద్వారా దంతాల పాచి కూడా వదిలించుకోవచ్చు.



5-6 తులసి ఆకులను నీటితో కడిగి శుభ్రం చేసుకోవాలి. ఆ తరువాత, ఆకులను నెమ్మదిగా నమలండి. తులసి ఆకుల నమలడం ద్వారా అందులో యాంటీ బ్యాక్టీరియల్, క్రిమినాశక మూలకాలు నోటిలోని బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. తులసి ఆకుల్ని నమిలి తినవచ్చు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల దంతాలపై పసుపు రంగు తగ్గిపోతుంది.

